క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు ఆర్థికసాయం



గీసుకొండ: మండలంలోని ఎలుకుర్తిహవేలి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు కోసం గీసుకొండకు చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంకు మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ బుధవారం రూ. 10 వేల సాయం అందించారు. ఎలుకుర్తి యువతకు సాయం అందించగా నాయకులు రడం భరత్, గాజర్ల గోపి, రడం శ్రీధర్, దర్శనాల రాజు, పొగాకు కిష్టయ్య, మందల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

యువత శాంతిమార్గాన్ని అనుసరించాలి



గీసుకొండ: యువత శాంతి మార్గాన్ని అనుసరించాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్‌రావు విద్యార్థులకు సూచించారు. మండలంలోని కొనాయమాకుల వద్ద గల కళాశాలలో బుధవారం జాతీయ యువజన వారోత్సవాలను నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా యూత్ ఫర్ పీస్ డేను నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం వలంటీర్ గాలి భిక్షపతి, వెల్దండి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట: టీఎస్‌డబ్ల్యూఆర్ఐఎస్, టీటీడబ్ల్యూఆర్ఈఐఎస్, ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్, టీఆర్ఈఐఎస్ గురుకులాల్లో 2024–25 విద్యాసంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని నర్సంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈనెల 18 నుంచి 20 వరకు రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. 2023–24లో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11న ఆదివారం ఉంటుందన్నారు. మీ పిల్లలకు గురుకులాల్లో సీటు సాధించుకోవడానికి ప్రవేశపరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదో తరగతిలో జాయిన్ అయితే ఇంటర్ వరకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందించబడుతుందని పేర్కొన్నారు.

ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోహిత్ వర్ధంతి



నల్లబెల్లి : సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి యోధుడు వేముల రోహిత్ వర్ధంతి ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం నిర్వహించారు. రోహిత్ చిత్రపటానికి ఆ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనువాదుల చేతిలో హత్యకు గురైన సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి యోధుడు రోహిత్ ఆశయానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రశాంత్, భూషణ్, శ్రీకాంత్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

కుక్క దాడి.. వ్యక్తికి తీవ్రగాయాలు



చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లికి చెందిన కుక్కల కట్టయ్యను వీధి కుక్క తీవ్రంగా కరవడంతో తీవ్ర గాయాయ్యాయి. పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్తున్న క్రమంలో బుధవారం కుక్క మీదికి ఎగబడి మూతిని తీవ్రంగా కొరికింది. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువైందని. వారంలో పది మందికి పైగా కుక్కలు గాయపర్చాయన్నారు. అధికారులు, పాలకులు నియంత్రించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రాజెక్టులో నీళ్లున్నా ఎందుకివ్వడం లేదు

- గోదావరి జలాల కోసం ఎదురుచూస్తున్న రైతులు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : ప్రాజెక్టులో నీళ్ల ఉన్నప్పటికీ నర్సంపేట నియోజకవర్గంలో ఆయకట్టు రైతులకు నీళ్ల ఎందుకు ఇవ్వడం లేదో తెలపాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులు యాసంగి పంట వేసుకోవడం కోసం గోదావరి జలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. గత ప్రభుత్వం నియోజకవర్గంలో మూడు, నాలుగేళ్లుగా ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ ప్రకారం గోదావరి జలాలను తీసుకొచ్చి రెండు పంటలకు అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో లాగా రైతులకు సాగు నీళ్ల వస్తాయా.. రావా అని రైతులు అందోళన చెందుతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులతో ఒక్కసారైనా సమీక్ష నిర్వహించారా అని ప్రశ్నించారు. గతంలో పూడుకుపోయిన కాల్వలకు పూడిక తీసి కాలువల ద్వారా సమృద్ధిగా నీళ్ల పారించామన్నారు. నియోజకవర్గంలో డీబీఎం 38, 40, 48ద్వారా 50వేల ఎకరాలపై చిలుకు పంటలు సాగులో ఉండేవని, ఈ రోజు ఆ కాల్వల ద్వారా నీరు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు విడుదల చేసే ప్రకటనలు, అధికారులు చెప్పే మాటలతో రైతులు అయోమయంలో ఉన్నారన్నారు. త్రైబందీ నిర్ణయించిన అధికారులు తక్షణమే స్పందించి బాధ్యత వహించి రైతులకు సమాధానం చెప్పాలని అన్నారు. సమావేశంలో ఓబీసీఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్, ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మార్కెట్ మాజీ చెర్మన్ శ్రీనివాస్, బండి రమేష్, యువరాజు పాల్గొన్నారు.

యువకులు అన్ని రంగాల్లో ముందుండాలి



బహుమతులు అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి: యువకులు అన్ని రంగాల్లో రాణించి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రాడెవలపర్స్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఎస్ఆర్ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు, వాలీబాల్, క్రికెట్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి రూ.25వేల నగదు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యువకులు సమాజహితానికి చెడుమార్గాలకు వెళ్లకుండా మంచి మార్గాలను ఎంచుకొని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కోదాటి దయాకర్‌రావు, మురళి, మాదారపు అశోక్, పెదగోని సంతోష్, సుమన్, రాదారపు రాజు, వంశీకృష్ణ, కొండ యాకయ్య, రాసాల రామ్మూర్తి, ఎండీ.ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

20లోపు దరఖాస్తు చేసుకోవాలి

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుభాషిణిదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనుందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు నాల్గోతరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పీఈటీ సమ్మయ్య

రాయపర్తి: రాష్ట్రస్థాయి క్రీడల్లో మండలంలోని కొత్తూరు, కాట్రపల్లి విద్యార్థులు తలబడుతూ ప్రతిభ కనబర్చుతున్నట్లు పీఈటీ పుట్ట సమయ్య బుధవారం తెలిపారు. ఈనెల 14న జనగామలోని ధర్మకంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అండర్–14 విభాగంలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. క్రీడల్లో పాల్గొన్న మండలంలోని కొత్తూరు, కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన పి మల్లేష్, గణేష్, దివ్య ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికై ఈనెల 16, 18న నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడల్లో తలబడుతున్నట్లు తెలిపారు. 8వ తరగతికి చెందిన విద్యార్థులను ఎంఈఓ రంగయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

పూర్తిస్థాయి సాగుకు నీరందిస్తాం



గోదావరి జలాలను పరిశీలిస్తున్న అధికారులు, కాంగ్రెస్ నాయకులు

ఖానాపురం: పాకాల ఆయకట్టు పరిధిలో పంటలకు పూర్తిస్థాయిలో నీరు అందిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్ల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దబ్బీరుపేట శివారులో గోదావరి జలాల విడుదలను బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులతో నిత్యం సమీక్షిస్తూ గోదావరి జలాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ఆయకట్టు పూర్తి స్థాయి సాగుకు నీరందించి తీరుతామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాకమూరి హరిబాబు, ఐబీ డీఈ రమేష్, ఏఈ రమేష్‌బాబు, నాయకులు వేణుగోపాల్‌రావు, రవి, రా ములు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకోవాలి



నర్సంపేట రూరల్ : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : విద్యార్థులందరూ ప్రతి ఒక్కరూ క్రీడలలో ఉండాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో సామా జగన్ మోహన్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కాకతీయ హెరిటేజ్ 2024 యువజన ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యువజన ఉత్సవాలు జనవరి 19 నుంచి 29 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో పాల్గొనే వారే జనవరి 18లోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకం రాకేష్, సంఘం ప్రశాంత్ శివకుమార్, శ్రీకాంత్, జయముఖి కళాశాల పీఈటీ వెంగళరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంఘాలను బలోపేతం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ ఆదివంశీ

నర్సంపేట రూరల్ : ప్రతి సంఘాలకు ఇచ్చి అప్పులను, పొదుపు క్రమం తప్పకుండా బ్యాంక్‌లో చెల్లిస్తూ గ్రామస్థాయిలో సంఘాలను బలోపేతం చేసుకోవాలని సర్వాపురం స్టేట్‌బ్యాంక్ మేనేజర్ ఆదివంశీ అన్నారు. సర్వాపురంలో కాకతీయ గ్రామైక్య సంఘం మొదటి వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉ ద్దేశ్యంతోనే బ్యాంకుల నుంచి రుణాలు అందిస్తున్నామని, ఆ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ కుటీర పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రతినెలా క్రమంతప్పకుండా బ్యాంకులో లావాదేవీలు జరిపించాలని, లావాదేవీలు సక్రమంగా చెల్లించకపోతే రుణాలు సకాలంలో అందయన్నారు. కార్యక్రమంలో టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, అకౌంటెంట్ మాధవి, కాకతీయ గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు గోపాల పద్మ, కార్యదర్శి శశికళ, కోశాధికారి జన్ను పద్మ, ఆర్పీ రమ, సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నెక్కొండ: పెద్దులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తు కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి : బాధిత కుటుంబానికి బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు



దుగ్గొండి: బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న చిన్ననాటి మిత్రులు

నెక్కొండ: మండలంలోని చంద్రుగొండకు చెందిన కాంగ్రెస్ నాయకులు మాంకాల కర్ణాకర్, మధుకర్ తండ్రి పెద్దులు (80) అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి రూ. 8వేల ఆర్థికసాయం అందించారు. మృతుడికి భార్య కనకమ్మ ఉన్నారు. పరామర్శించిన వారిలో బక్కి నరేష్, మామిండ్ల పెద్ద మల్లారెడ్డి, తమ్మిశెట్టి సాంబయ్య, గోక అనిల్, సురేష్, యాకస్వామి, సంపత్, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అమీన్‌పేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ యాకుబ్ పాషా (యాకూబ్ టైలర్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మాజీ సర్పంచ్ యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, బొమ్మెర శ్రీనివాస్, తాళ్లపల్లి భాస్కర్, తదితరులు పరామర్శించారు.

పర్వతగిరి: మండల కేంద్రానికి చెందిన జనగాం బాలరాజు ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు గౌడ సంఘం మండల అధ్యక్షుడు రంగు జనార్దన్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమారస్వామిగౌడ్, గీత పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ కక్కెర్ల యాకాంబ్రం బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి: మండలంలోని గన్నారంలో ఇటీవల మృతిచెందిన జనగాం యాకమ్మ కుటుంబ సభ్యులను బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి 50 కిలోల బియ్యంను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చెట్టి ఎల్లేష్, ఉపాధ్యక్షుడు రాజిడి దయాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి అబ్బరబోయిన సారంగం, మండల నాయకుడు జనగాం యాకయ్య, అల్లాడి కరుణాకర్, కొమురయ్య, జన్నపురెడ్డి రాజిరెడ్డి, సుంకరి ఉప్పలయ్య, మునిగాల కొమురయ్య, జనగాం చిన్న కొమురయ్య, రడపాక దానయ్య, అల్లాడి రాజు, సుంకరి రమేష్, తిరుపతి, సాయి, భాస్కర్, గూడెల్లి యాదగిరి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి చేయూత..

దుగ్గొండి: మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన బొమ్మగాని సృజన నాలుగు రోజుల క్రితం కేన్సర్‌తో మృతి చెందింది. ఈ మేరకు ఆమె చిన్ననాటి మిత్రులు 1998–99 బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. మిత్రురాలి కుమార్తె, కుమారుడి చదువుల కోసం రూ. 10వేల ఆర్థికసాయం అందించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో కిట్స్ కళాశాల ప్రొఫెసర్ బి. శ్రీనివాస్, శ్రీరామోజు వీరాచారి, వెల్ది రాజేందర్, సామల సంతోష్, బండి కిరణ్, మార్కండేయ, పిల్లల సురేష్, రాజేందర్, రమేష్, అనిల్, శివకుమార్, ఎండీ.మదార్, సుజాత, ధనుంజయ, మాధవి ఉన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌ల వేడుకోలు
- పలు అంశాలపై చర్చ
- సాదాసీదాగా కొనసాగిన సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మిరెడ్డి

వేలేరు : 'అప్పులు తెచ్చినం, బంగారం తాకట్టు పెట్టి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నెట్టుకొస్తున్నాం. పెండింగ్ బిల్లులు ఇప్పించి మమ్మల్ని ఆర్థిక కష్టాల నుంచి బయటపడేయండి మహాప్రభో' అంటూ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు వేడుకున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ సమ్మిరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచ్‌లు వారి సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కొనసాగించేందుకు అప్పులు చేశామని, బంగారం తాకట్టు పెట్టామని వాపోయారు. అప్పులకు వడ్డీలు, బంగారానికి నెలవారి కిస్తీలు పెరుగుతున్నాయని, కానీ పెండింగ్ బిల్లులు రావడం లేదని మండిపడ్డారు. వెంటనే తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. అనంతరం జెడ్పీటీసీ చాడ సరిత మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్మనెంట్ డాక్టర్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆస్పత్రికి వచ్చిన నిధులు కూడా వెనక్కి వెళ్తున్నాయని, వెంటనే డాక్టర్‌ను నియమించాలని కోరారు. అలాగే విద్యుత్ శాఖ ఏఈ పోస్టును భర్తీ చేయాలని అన్నారు. కొత్తగా నిర్మించిన బీటీ రోడ్లపై ట్రాక్టర్ డ్రైవర్లు కేజీవీల్స్ నడపడంతో రోడ్లు గుంతలు పడుతున్నాయని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం మల్లికుదుర్ల సర్పంచ్ గొడెల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన గట్టు మల్లన్న దేవాలయం గుట్ట వరకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కోరారు. వివిధ గ్రామాలకు గతంలో నైట్ హాల్ట్ బస్సులు వచ్చేవని, ఇప్పుడు రావడం లేదని ఆ సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. వైస్ ఎంపీపీ ఆంగోత్ సంపత్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న, కో ఆప్షన్ సభ్యుడు జాని, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

ముగిసిన లక్ష్మీచెన్నకేశవ స్వామి జాతర



దేవతామూర్తులను ఊరేగింపునకు తీసుకెళ్తున్న సర్పంచ్ భాస్కర్, సీఐ హతిరాం

చెన్నారావుపేట: మండలంలోని లింగగిరి గుట్టపై జరిగిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి జాతర మంగళవారం రాత్రి ముగిసింది. నాలుగు రోజుల పాటు వైభవంగా జరిగిన జాతరలోరాత్రి ఆలయ ప్రధాన అర్చకులు సుమద్రాల సుదర్శనాచార్యులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో దేవతామూర్తుల విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదారపు భాస్కర్, నెక్కొండ సీఐ హతిరం, ఎస్సై పస్తం శ్రీనివాస్, ఎంపీటీసీ పర్కాల లక్ష్మీ, రాజన్న, ఉప సర్పంచ్ బూరుగు రాజశేఖర్, మల్లం సాగర్, చిరంజీవి, వేణు, కుమార్, వెంకటేశ్వర్లు, రాజు, అశోక్, ఉన్నారు.

వీరస్వామి సేవలు చిరస్మరణీయం



వీరస్వామి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్, లయన్స్‌క్లబ్ నాయకుడు కోమటి వీరస్వామి సేవలు చిరస్మరణీయమని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. రిటైర్డ్ టీచర్ వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. బాధిత కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించి, వీరస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందిరితో స్నేహపూర్వకంగా ఉండే వీరస్వామి మరణం జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇషాక్‌అలీ, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్, సంతోష్ పాల్గొన్నారు.

రామరాజ్య స్థాపనే మోదీ లక్ష్యం



అక్షింతలు పంపిణీ చేస్తున్న హుస్సేన్‌నాయక్

గూడూరు: దేశంలో రామరాజ్య పాలన అందిస్తూ, ప్రజలందరికీ సమాన న్యాయం అందించడమే పీఎం నరేంద్రమోదీ లక్ష్యమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని మర్రి మిట్టలో బుధవారం అయోధ్య ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన అక్షింతల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22 న అయోధ్య మందిర ప్రారంభంతో దేశంలో నాటి రాముడి పాలన వస్తుందని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, మోదీన్‌నాయక్, మల్లయ్యగౌడ్, నరేష్‌గౌడ్, రాంబాబునాయక్, శ్రీశైలం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్ల పంపిణీ



గూడూరు: రాబిన్ ఫుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ వసంత రమేష్ అన్నారు. మండలంలోని గాజులగట్టులో బుధవారం సంస్థ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలికట్టె వెంకన్నగౌడ్, ప్రతినిధులు రమేష్‌గౌడ్, బాలూనాయక్, వాల్యానాయక్ పాల్గొన్నారు.